

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

పేజీలు : 16

## టి పిసిసి ని కలిసిన టీఎన్జీవోస్ జిల్లా నాయకులు



నిజామాబాద్ సెప్టెంబర్29:( విజన్ ఆంధ్ర ) శాసన మండలి సభ్యులు టి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గని వారి స్వగృహం హైదరాబాద్ నందు టీఎన్జీవోస్ నిజామాబాద్ జిల్లా పక్షాన మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తదుపరి వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలపై చర్చించి,వినతి పత్రం అందజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఎమ్మెల్సీ సెక్రటేరియట్ అధికారులతో చర్చించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా

2 పేజీలో...

## సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు

- రాంపూర్ మాథురా తండా మూసి ఉన్నా బడి తలుపు
- ఉపాధ్యాయుడు రాక కోసం విద్యార్థులు ఎదురు చూపులు

గాదిగూడ, సెప్టెంబర్ 29(విజన్ ఆంధ్ర ):మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంలేదు.

10 పేజీలో...

## బంధం కుంటలోకి గోదావరి జలాలు..

- రైతుల్లో ఆనందోత్సాహం!
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో నీటి చేరిక
- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రైతులు - బతుకమ్మ పండుగ వేళ కుంటలో జలకళ..
- సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



7 పేజీలో...

# అభివృద్ధి పనులకు వేగం

- అధికారులకు కమిషనర్ ఆదేశం
- గాజులరామారం సర్కిల్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించిన కమిషనర్ డా. జి. సృజన
- నమూనా స్మశానవాటిక, సర్కిల్ కార్యాలయ స్థలాల పరిశీలన
- క్రీడా సముదాయంలో అదనపు వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి



కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 29 (విజన్ ఆంధ్ర): పౌరులకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ప్రతిపాదిత అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా. జి. సృజన ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్‌తో కలిసి మంగళవారం గాజులరామారం సర్కిల్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆమె.. పలు కీలక పౌర మౌలిక వసతుల పనులను పరిశీలించారు. ప్రతిపాదిత పనుల పురోగతి, చేపట్టాల్సిన తదుపరి చర్యలపై అధికారులతో సమీక్షించారు.

నమూనా స్మశానవాటికపై పరిశీలన కళావతినగర్, షాపూర్‌నగర్ వార్డు పరిధిలో ప్రతిపాదించిన నమూనా

10 పేజీలో...

# రైలు చక్రాల కింద పడి 600 గొర్రెలు మృతి !

- భయంతో ట్రాక్‌పైకి దూసుకొచ్చిన మంద.. రూ.20 లక్షల నష్టం
- బాధిత రైతును పరామర్శించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



11 పేజీలో...

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి

అక్టోబర్ 1 నుండి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

4 పేజీలో...



# అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం

## ఖైతాలాపూర్ డివిజన్‌లో అంగన్ మిలన్ సేవా కార్యక్రమం నిర్వహణ

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 30 : ఖైతాలాపూర్ డివిజన్‌లో అంగన్ మిలన్ సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు కందుకూరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాధవరం కాంతారావు హాజరై అంగన్‌వాడీ టీచర్ల సేవలను అభినందించారు. ఈ సందర్భంగా సమాజ సేవలో అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ వారిని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కోడిచెర్ల వినోద్ కుమార్, ఐలయ్య, రేణుక, శ్రీనివాస్ చారి, రాజేందర్ గౌడ్, మహేందర్, మనోజ్, చక్రి, రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టి పిసిసి ని కలిసిన టీఎన్జీవోస్ జిల్లా నాయకులు

పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్, వీరితోపాటు టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు సంజీవయ్య ,జాఫర్ హుస్సేన్, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్,నూా వినయ్ కుమార్ మరియు×చీ+నూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కదారి జనార్ధన్, సామ్యూల్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సాయన్న నియామకం

లోకేశ్వరం : సెప్టెంబర్ 29 : విజన్ ఆంధ్ర : లోకేశ్వరం: మండలం రాజుర గ్రామానికి చెందిన గౌరవ దర్శనం సాయన్నను నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి సాయన్నను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

సాయన్నకు బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ శాసనసభ్యులు శ్రీ వెడ్మ బొజ్జు పటేల్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు, మనకొండూరు శాసనసభ్యులు శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీ సమతా సుదర్శన్, శ్రీ తూర్పాటి వెంకటేష్, నిర్మల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు



శ్రీ కట్ట శ్యామ్‌లకు మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్తా గౌడ్, సర్పంచ్ చరణ్, ఉపసర్పంచ్ రమేష్, నర్సారెడ్డి, మాజీ సర్పంచులు దత్తు గౌడ్, రాజు, శ్రావణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి నరేంద్ర మోడీ పైన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తొర్రూర్ అర్బన్ & రూరల్ మండల నాయకులు దిష్టిబొమ్మ దగ్ధం

తొర్రూర్ డివిజన్ మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 29(విజన్ ఆంధ్ర ):ప్రధాని నరేంద్ర మోదీపై, బీజేపీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలను నిరసిస్తూ తొర్రూరు అర్బన్ మండల అధ్యక్షుడు ఫైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు.

రేవంత్ రెడ్డి ఆధారాలు లేకుండా ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు చేయడం సరికాదని బీజేపీ నాయకులు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియపై రాజకీయ ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ నాయకులు ఆయన దిష్టిబొమ్మను ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసేలా ఆరోపణలు చేయకుండా, ఎన్నికల ప్రక్రియపై ఉన్న సందేహాలు ఉంటే ఎన్నికల సంఘం ముందు ఆధారాలతో ఫిర్యాదు చేయాలని బీజేపీ నాయకులు సూచించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో



పాల్గొని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు ఈ యొక్క కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గట్టు రాంబాబు గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలుపుల శంకర్ జిల్లా నాయకులు నడిగడ్డ సందీప్ మండల ప్రధాన కార్యదర్శి మంగళపల్లి యాకన్న వెలగపూడి శోభారాణి గట్ల భరత్ గంధం రాజు తూర్పాటి విశాల్ గుండా సురేష్ నిమ్మల సంపత్ భాస్కర్ గుగులోతు ధరావత్ తేజస్ దీజేవీ కాగు నవీన్ నూకల నవీన్ శీలం శ్రీనాథ్ శ్రీనివాస్ చారి తాడిశెట్టి నవీన్ కొండపల్లి శ్రీనివాస్ నిరుగొండ అనిల్ తూర్పాటి వెంకటేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం !

- ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాలనీ సంఘాల సభ్యులతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు భేటీ
- పలు సమస్యలు, వినతులపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ
- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు
- ప్రజల సంక్షేమం.. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమన్న ఎమ్మెల్యే







కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్‌లో ఉన్న కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సంఘాల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతిపత్రాలు సమర్పించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందిస్తూ, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ నివాస కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిశారు. వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలతో పాటు పలు ప్రజా సమస్యలపై వినతులను అందజేశారు. వాటిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ప్రజల నుంచి అందుతున్న వినతులను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



బైంసా : సెప్టెంబర్ 29 : విజన్ ఆంధ్ర : కోలూరు గ్రామానికి చెందిన బి. పంకజ్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించి వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం పొందిన సందర్భంగా మంగళవారం బైంసాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే, ముధోల్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బోస్లే నారాయణరావు పటేల్ పంకజ్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా పంకజ్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్ర, కుంటాల మండల మాజీ అధ్యక్షుడు భోజరం పటేల్, తానూర్ మండల మాజీ అధ్యక్షుడు చంద్రకాంత్ యాదవ్, సర్పంచ్ గోవిందరావు పటేల్, ముధోల్ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావుల గంగారెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తుకు బానిస కావొద్దు




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 29 : యువత మత్తులో చిత్తు కావద్దని,మత్తు రహిత సమాజానికై ప్రతిజ్ఞ విద్యార్థులు చేశారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మంగళవారం రోజున మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిన బూనినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉన్న దేశం భారతదేశం అని, అట్టి యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఉండాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో యువత ముఖ్యంగా విద్యార్థులు గంజాయి, సింథటిక్ డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలుపుతూ, మత్తు రహిత సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులు కృషి సలపాలని తెలిపారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నషా ముక్తి అభియాన్ అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ మత్తు పదార్థాలకు మరియు ఇతర వ్యసనాలకు దూరంగా ఉంటామని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి నైనా దేవి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్ కుమార్, బాలరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎంఏ అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ రమేష్‌కు ఘన సన్మానం

నిర్మల్ : సెప్టెంబర్ 29 : విజన్ ఆంధ్ర. నిర్మల్ డాక్టర్స్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రముఖ శిశు వైద్య నిపుణులు డాక్టర్ రమేష్‌ను ఆప్తాల్మిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి బైంసా, ఖానాపూర్, నిర్మల్ ప్రాంతాల నుంచి పలువురు నేత్ర వైద్య నిపుణులు, వైద్య వృత్తి నిపుణులు హాజరై డాక్టర్ రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఐఎంఏ అధ్యక్షుడిగా ఆయన మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.



# ముధోల్‌లో ముమ్మరంగా ఇంటింటి చెత్త సేకరణ

## ముధోల్ కార్యదర్శి అన్వర్‌అలీ



ముధోల్ : సెప్టెంబర్ 29 : విజన్ ఆంధ్ర : ముధోల్ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజూ ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరిస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించి నిర్ణీత ప్రదేశాలకు తరలిస్తున్నారు.ఇంటింటి చెత్త సేకరణతో గ్రామంలోని వీధులు, ప్రధాన రహదారులు, కాలనీల్లో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో పరిసరాల పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా నివారించవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్లలో ఉత్పత్తయ్యే చెత్తను బయట పడేయకుండా చెత్త సేకరణ సిబ్బందికి అందించాలని సూచించారు.

గ్రామ ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచి పారిశుధ్య సిబ్బందికి అందించాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, కాలువల్లో చెత్త వేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని గ్రామపంచాయతీ అధికారులు పేర్కొన్నారు. ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తూ ముధోల్ గ్రామపంచాయతీని పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించి పారిశుధ్య నిర్వహణలో భాగస్వాములు కావాలని కోరారు.

# కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యం.. మౌలిక వసతులే లక్ష్యం!

**- విజయదుర్గ కాలనీలో రూ.90 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం**

**- శివారు ప్రాంతాల్లో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర): నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ తెలిపారు. సిఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని విజయదుర్గ కాలనీలో సుమారు రూ.90 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో గత 12 ఏళ్లుగా కోట్లాది రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రానున్న రోజుల్లోనూ నియోజకవర్గంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. శివారు ప్రాంతాల్లో రోజురోజుకూ కొత్త కాలనీలు ఏర్పడుతున్న నేపథ్యంలో అక్కడి అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో విజయదుర్గ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్యాంసింగ్, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, సభ్యులు ఎస్.రాజేశ్వర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, సుమన్, వైఎస్, బి.సందీప్, విశ్వనాథరెడ్డి, వినోద్, శివనాగరాజు, యుగంధర్, దుర్గాప్రసాద్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీనాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు అభిషేక్‌రెడ్డి, సలీం, చంద్రగిరి సతీష్, నాయకులు సాంబశివరెడ్డి, శ్రీకర్‌గుప్తా, మధుసూదన్‌రెడ్డి, స్వామి, దశరథ, ముత్యాలు, చంద్రయ్య, స్టాలిన్‌రెడ్డి, మహిళా నాయకురాలు లతారెడ్డి, కృష్ణమంజరి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లల పెళ్లికి కళ్యాణ లక్ష్మి భరోసా!

**- సంధ్యారాణి కుటుంబానికి చెక్కు అందజేసిన కూన శ్రీనివాస్ గౌడ్**

**- ఆర్థిక సహాయం నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని వెల్లడి**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర): గాజులరామారం డివిజన్ పరిధిలోని పి.పి. నగర్‌కు చెందిన సుజాత కుమార్తె సంధ్యారాణికి ఇటీవల వివాహం జరిగిన సందర్భంగా మంజూరైన కళ్యాణ లక్ష్మీ పథకం చెక్కును కేకేఎం ట్రస్ట్ అధినేత, మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ సోమవారం అందజేశారు. షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో సంధ్యారాణి కుటుంబ సభ్యులకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మీ ఆర్థిక సహాయం పేద కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహాలకు ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు ఈ పథకం ద్వారా లభించే సహాయం ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

# అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాలు



అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాలు - 2026 బాగంగా "ప్రణాం" డే కేర్ సెంటర్ లో వృద్ధుల పట్ల నిర్లక్ష్యం మరియు దోపిడీపై, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని గౌరవ కార్యదర్శి శ్రీమతి ఇందిరా, జిల్లా న్యాయ సేవా సంస్థ మహబూబ్నగర్ గారు మరియు మహబూబ్నగర్ జిల్లా సంక్షేమ అధికారి, శ్రీమతి జరీనా బేగం గారి ఆధ్వర్యంలో నిర్వహించారు మరియు వైద్య, కంటి మరియు దంత వైద్య శిబిరాలు కూడా జరిగాయి ఈ కార్యక్రమంలో డీబీసీఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి డా. సునీత గారు, సిడిపిఓ శ్రీమతి శైలశ్రీ గారు, మెడికల్ ఆఫీసర్ శ్రీ డా. నరేష్ చంద్ర గారు, కంటి, దంత మరియు వైద్య సిబ్బంది, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు మరియు వయో వృద్ధులు పాల్గొన్నారు.

## పిఆర్టియూ టీఎస్ మల్దూర్ నూతన కార్యవర్గం ఎన్నిక

### మండల అధ్యక్షుడిగా పాకాల తిరుపతిరెడ్డి.. కార్యదర్శిగా గజాడి మహేష్

మల్హర్, సెప్టెంబర్ 29(విజన్ ఆంధ్ర) : పిఆర్టియూ టీఎస్ మల్హర్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పాకాల తిరుపతిరెడ్డి, కార్యదర్శిగా గజాడి మహేష్ ఎన్నికయ్యారు.సహాయ అధ్యక్షులుగా మహేందర్, గీత, ఉపాధ్యక్షులుగా మహిపాల్, శైలజ, కార్యదర్శులుగా సాంబయ్య, శాంతిలత ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు రేగురి సుభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కుసుమ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల పరిశీలకుడిగా సురేష్ వ్యవహరించారు.నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా, రాష్ట్ర నాయకులు అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణతో పాటు సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వక్ఫ్ కమిటీ సభ్యుడిగా ఎం.డి. హుస్సేన్ నియామకం

➔ భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ న్యాయవాది

➔ నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపిన హుస్సేన్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర): జిల్లా వక్ఫ్ పరిరక్షణ, సమన్వయ కమిటీ సభ్యుడిగా నియమితులైన సీనియర్ న్యాయవాది ఎం.డి. హుస్సేన్ మంగళవారం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనను కమిటీ సభ్యుడిగా నియమించినందుకు సహకరించిన భూపతిరెడ్డికి హుస్సేన్ ధన్యవాదాలు తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణతో పాటు సంబంధిత అంశాలపై సమన్వయంతో పనిచేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఎం.డి. హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుండె పోటును నివారించవచ్చు

మందమర్రి, సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర) : సరైన సమయంలో డాక్టర్ సలహాతో మందులు (గోలీలు) వాడితే గుండె పోటును నివారించవచ్చని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసీఎంవో మధుకుమార్ తెలిపారు. మంగళవారం ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా స్థానిక సి.హెచ్.పి కార్మికులకు అవగాహన కల్పించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇంజనీర్ చంద్రమౌళి,డాక్టర్ రాజ్ కుమార్,ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ హరి ప్రసాద్,శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది,కార్మికులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి

## అక్టోబర్ 1 నుండి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్నగర్ : వానాకాలం (ఖరీఫ్) 2026--27 సీజన్లో ధాన్యం సేకరణను పకడ్బందీగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోలుపై నిర్వహించిన అవగాహనా సదస్సు, శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, సిబ్బంది, గన్నీ సంచులు, తూకం, తేమ పరీక్ష, ధాన్యం శుభ్రపరిచే పరికరాలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు.

జిల్లాలో ఖరీఫ్ 2026--27లో సుమారు 4.26 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా ఉండగా, అందులో 1.53 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లాలో 163 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు

అక్టోబర్ 1 నుంచి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలను ఎత్తైన, ముంపునకు అవకాశం లేని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు తాగునీరు, నీడ, కూర్చునే సౌకర్యం, విద్యుత్ తదితర వసతులు కల్పించాలని పేర్కొన్నారు.

ప్రతి కొనుగోలు కేంద్రంలో సన్న, దొడ్డు రకం ధాన్యానికి వేర్వేరు



కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ధాన్యాన్ని ట్రూ అమర్చిన వాహనాల ద్వారా సంబంధిత మిల్లులు, గోడౌన్లకు మాత్రమే తరలించాలని సూచించారు. కొనుగోలు వివరాలను ట్యాబ్‌లో అదే రోజు నమోదు చేసి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.

గ్రేడ్--ఏ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, సాధారణ రకానికి రూ.2,441 కనీస మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న రకాల ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు వివరించారు. రైతులు ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరిచి, ఎండబెట్టి, వ్యవసాయ శాఖ జారీ చేసిన టోకెన్ ప్రకారం నిర్ణయించిన తేదీన కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ధాన్యంలో తేమ శాతం గరిష్టంగా 17 శాతం ఉండాలని తెలిపారు.

కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర మొత్తాన్ని 48 గంటల్లో రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఎల్ 3 కేటగిరీకి సరిపోయే కొనుగోలు కేంద్రాలను మాత్రమే ఓ.పి.ఎం.ఎస్.కు అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. రబీ 2025-26 కు సంబంధించి ధాన్యం కొనుగోలు కమిషన్ 2 కోట్ల 61 లక్షల రూ.లు బుధవారం సాయంత్రం లోగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల ఖాతాల్లో జమ చేయాలని డి.ఆర్.డి.ఓ,సహకార శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి.హరిప్రియ,పౌర సరఫరాల శాఖ డి. ఎం.రవి నాయక్,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,

జిల్లా సహకార అధికారి కృష్ణ,జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి రవీందర్,జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్,జిల్లా మార్కెటింగ్ అధికారిని బాల మణి, సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, పీ ఏ సీ ఎస్, ఐకేపీ, మార్కెట్ కమిటీలు, వర్యవేక్షణ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

## -ముధోల్ ఎంపీవో శివకుమార్




ముధోల్: 29సెప్టెంబర్:విజన్ ఆంధ్ర పరిసరాల పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ముధోల్ ఎంపీవో శివకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ముద్గల్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుధ్య కార్మికులు కాలనీలో చేస్తున్నపూడిక తీత పనులను పరిశీలించారు. పారీశుద్ధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో దోమల బెడద ఉన్నట్లయితే ఫాగింగ్ స్ప్రేను చేయాలన్నారు.ఏంపీవో వెంట సర్పంచ్ మేకల అనురాధ గణపతి ఉన్నారు.

# గురుకుల బాలికల పాఠశాల/ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ



మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర): మహమ్మదాబాద్ మండలం నంచెర్ల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ జూనియర్ కళాశాల ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రత, తాగునీరు, వసతి తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.

తనిఖీలో భాగంగా విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించిన అదనపు కలెక్టర్, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అల్పాహారం నాణ్యత, పరిశుభ్రతకు సంబంధించిన ఏర్పాట్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, వడ్డింపు సమయంలో తప్పనిసరిగా పరిశుభ్రతా ప్రమాణాలను పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడిన అదనపు కలెక్టర్, వారికి అందుతున్న ఆహారం, తాగునీరు, వసతి, పారిశుద్ధ్య సదుపాయాలు, విద్యా వాతావరణం, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

తనిఖీ సందర్భంగా గుర్తించిన లోపాలను తీవ్రంగా పరిగణించిన అదనపు కలెక్టర్, బాధ్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని =జూను ఆదేశించారు. గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దడంతో పాటు, భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వసతులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించరాదని సంబంధిత అధికారులకు సూచించారు.

# మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఫైర్

## చర్లపటేల్ గూడ బీసీ, మైనారిటీ గురుకుల క్యాంపస్ తనిఖీ

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గురుకుల విద్యాసంస్థలలో మహిళా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు భద్రత కరువైందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్‌గూడలోని బీసీ, మైనారిటీ గురుకుల క్యాంపస్‌లో విద్యార్థుల భద్రతకు సంబంధించిన తీవ్ర ఆరోపణలు, లైంగిక వేధింపులపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డితో కలసి క్యాంపస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ శ్రీలతతో మాట్లాడి క్యాంపస్‌లో నెలకొన్న పరిస్థితులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థులు, సిబ్బంది నుంచి సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికీ సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తగిన స్థాయిలో స్పందించకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని వారు పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని వారు స్పష్టం చేశారు. విద్యార్థులపై లైంగిక వేధింపులకు



సంబంధించిన ఫిర్యాదులు నిజమైతే, వాటిపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కుంటున్న డాటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేస్తున్న వ్యక్తి నేడు బీఆర్ఎస్ బృందం వస్తుందని తెలిసి క్యాంపస్ కు రాకుండా తప్పించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే మహిళల క్యాంపస్ లో పురుష సిబ్బందిని ఎలా నియమించారని ప్రశ్నించారు. విద్యాశాఖను పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఈ ఘటనపై తక్షణమే స్పందించి, సంబంధిత అధికారుల నుంచి నివేదిక తెప్పించుకుని, విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించాలని సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీసం విధ్యార్థులకు స్కూల్ డ్రెస్, కాస్మొటిక్ చార్జీలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో విద్యాసంస్థలను బలోపేతం చేస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మూడేండ్లలో గురుకుల పాఠశాలలను సందర్శించిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని కోరారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించి, విధ్యార్థులకు భరోసా నిలవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, యాచారం మాజీ జెడ్పీటీసీ కర్నాటి రమేష్ గౌడ్, సర్పంచుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు బూడిద రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ భరత్ కుమార్, కౌన్సిలర్ నీలం శ్వేత బాలు, మాజీ ఎంపీపీ కృపేష్, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు, మున్సిపల్ అధ్యక్షులు అల్వాల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు, బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, మాజీ ఎంపీటీసీ భరత్ రెడ్డి, కాజు మొహమ్మద్, ముజాకీర్, వెంకటేష్, రవి గౌడ్, దండు ఆదర్శ్, వినోద్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ నిషేధం పర్యావరణాన్ని కాపాడుదాం

### నస్తి పూర్ గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు ఉప సర్పంచ్ మహేందర్ పటేల్

విజన్ ఆంధ్ర హత్నూర : మండల పరిధిలోని నస్తీపూర్ గ్రామ పంచాయతీలో మంగళవారం స్వచ్ఛత సేవ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం గ్రామపంచాయతీ కార్యాలయం వాడే ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్ గ్లాసులు బాటిల్ ఏర్పాటు చేయడం జరిగిందని నస్తీపూర్ సర్పంచ్ ప్రమీల సాయిలు ఉప సర్పంచ్ మహేందర్ పటేల్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకునేలా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని వారు గ్రామస్తులకు సూచించారు అందులో భాగంగా మొదటగా మంచి పద్ధతి మంచి మనసుతోనే మొదలైన ఊరంతా స్టీల్ వాడకాన్ని పెంచాలని సంకల్పంతో గ్రామస్తులు కలిసికట్టుగా ముందుకు రావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నస్తీపూర్ సర్పంచ్ ప్రమీల ఉపసర్పంచ్ మహేందర్ పటేల్ గ్రామ కార్యదర్శి యాదయ్య వార్డు సభ్యులు కళ్యాణ్ రాజు ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు వాలంటరీ ప్రవళిక యాదయ్య స్వామి పటేల్ రమేష్ ప్రవీణ్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన మంతెన జగన్మోహన్ రావు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29,(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల జిల్లా నస్పూర్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర కార్మిక,గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఒక్కో కుటుంబానికి 25 వేల రూపాయలను, గాయపడిన వారికి 10 వేల రూపాయలను తక్షణ సాయం కింద ప్రకటించినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంతెన జగన్మోహన్ రావు అన్నారు.కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్గా వెంకటస్వామి ఆదేశాల మేరకు క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించడం జరిగిందన్నారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, కార్పొరేటర్ వేముల సంజీవ్,మంచిర్యాల, నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు రావుల ఉప్పలయ్య, సూరిమిల్ల వేణు, మాజీ కౌన్సిలర్ ఆగల్ డ్యూటీ రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ తేజ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 20 లక్షలతో యూజీడీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

### ఆల్విన్ కాలనీ డివిజన్‌లో పలు కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి శ్రీకారం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 30: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో మహావీర్ నగర్, కాజ నగర్, గణేష్ నగర్, మహాత్మా గాంధీ నగర్, కమలమ్మ కాలనీలలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (ఖ+�ణ) పైప్‌లైన్ నిర్మాణ పనులకుూూజ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, జలమండలి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు దీర్ఘకాలంగా కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవతో ఈ పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. నిత్యం మురుగునీరు పొంగుతున్న ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ పనులను వేగంగా పూర్తి చేస్తామని చెప్పారు.

ప్రతి కాలనీలో నాణ్యత ప్రమాణాలతో ఖ+ణ, స్వచ్ఛమైన తాగునీటి



పైప్‌లైన్ పనులు చేపట్టి మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జలమండలి అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో జలమండలి ణ+వీ శ్రీనివాసరాజు, మేనేజర్ అనిల్, నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీకి నూతన మండల కమిటీలు

### సంస్థాగత నిర్మాణంలో భాగంగా కమిటీల ప్రకటన

### ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా కొప్పుల దేవరాజు మాదిగ

### - ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా మంచాలకట్ట నాగేశ్వరరావు మాదిగ

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర): ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా కుత్బుల్లాపూర్ మండల నూతన కమిటీలను ప్రకటించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రసమల్ల యాదగిరి మాదిగ అధ్యక్షతన సూరారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి, జాతీయ నాయకుడు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ హాజరై నూతన కమిటీలను ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా కొప్పుల దేవరాజు మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా మంచాలకట్ట నాగేశ్వరరావు మాదిగ, అధికార ప్రతినిధిగా నంతూర్ శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బుర్రి పాండు మాదిగలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా మాజీ అధ్యక్షుడు పంగ ప్రణయ్‌కుమార్ మాదిగ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు సంస్థ బలోపేతానికి కృషి చేయాలని, అట్టడుగు వర్గాల సమస్యల



పరిష్కారానికి ఐక్యంగా పనిచేయాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకులు కేశపాగ రామచందర్ మాదిగ, సిలువేరు శ్రీనివాస్ మాదిగ, ఇస్రం రమేష్, విజయ్‌కుమార్, ప్రసాద్, మహిళా నాయకురాలు, జిల్లా ఇన్‌చార్జి నడిమిదొడ్డి సలోమీ మాదిగ, జిల్లా అధ్యక్షురాలు అంబికా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### సిపిఎం మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్.

అచ్చంపేట సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర): అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూర్ మండలంలోని ఉండిపోయిన రైతుల పొలాలను సిపిఎం పార్టీ మండల నాయకులు మంగళవారం వ్యవసాయ కు పొలాలను సందర్శించి రైతుల నుండి వివరాలు సేకరించారు సిపిఎం బృందం. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మాట్లాడుతూ బల్మూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎకరాకు 70 వేల రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బల్మూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్



ప్రతిపాదనలు పంపించాలని రైతులు వేసుకున్న ధాన్యము చేతికి రాకుండా పొలంలోనే ఎండిపోయి స్థితిలో రైతులు ఉన్నారని ఆత్మహత్య శరణ్యం అంటున్న రైతాంగానే ఆదుకునే దానికోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఎండి లాల్ మహమ్మద్ ఆంజనేయులు శ్రావణ్ కుమార్ బాలరాజు తదితరులు ఉన్నారు.

# సారంగాపూర్ కాంగ్రెస్‌లో జోష్..



- ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్‌గా రొడ్డ సూర్యతేజ
- నియామకాన్ని ప్రకటించిన జిల్లా అధ్యక్షులు కట్ట శ్యాంసుందర్
- అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

సారంగాపూర్ సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీలో యువ నాయకులకు సముచిత స్థానం లభిస్తోంది. ఇందులో భాగంగా నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం కంకేట గ్రామానికి చెందిన రొడ్డ సూర్యతేజను టీపీసీసీ నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్‌గా నియమించారు. ఈ నియామక ఉత్తర్వులను ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్షులు కట్ట శ్యాంసుందర్ విడుదల చేశారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నియోజకవర్గంలో పార్టీ విజయానికి, ఎస్సీ వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని సూర్యతేజ అన్నారు. ఆయన నియామకంపై మండల కాంగ్రెస్ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# బంధం కుంటలోకి గోదావరి జలాలు..

- రైతుల్లో ఆనందోత్సాహం!
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో నీటి చేరిక
- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రైతులు - బతుకమ్మ పండుగ వేళ కుంటలో జలకళ..
- సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

లింగాల గణపురం సెప్టెంబర్ 29 ( విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని బంధం కుంటలోకి గోదావరి జలాలు చేరడంతో పరిసర ప్రాంత రైతుల్లో ఆనందం నెలకొంది. బతుకమ్మ పండుగ వేళ కుంటలోకి నీరు చేరడంతో గ్రామంలో పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో గోదావరి జలాలు బంధం కుంటలోకి చేరుతున్నాయని గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మలు పేర్చి, కుంట వద్ద పండుగ వేడుకలు నిర్వహించడం ఆనందాన్ని రెట్టింపు చేసిందన్నారు. బంధం కుంటను సందర్శించిన పరిసర ప్రాంత రైతులు గోదావరి జలాలు చేరడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుంటలో నీరు అందుబాటులోకి రావడం వల్ల సాగునీటి అవసరాలకు, భూగర్భ జలాల పెంపునకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల మహేందర్, గ్రాజా డైరెక్టర్ గుర్రం బాలరాజు, ఎఱజ చైర్మన్ బత్తిని అశోక్, డిజిటల్ యాక్సెస్ చైర్మన్ కుర్రెముల రమేష్, వార్డు మెంబర్ బత్తిని వేణు, మండల గాజ సెల్ అధ్యక్షులు నర్సింగ రమేష్, మండల కార్యదర్శి కొయ్యడ రామలింగ, మాజీ ఉపసర్పంచ్ మద్దూరి కుమార్, కొయ్యడ రామచంద్ర, శివరాత్రి ఎల్లయ్య, జెగ్గం ఆనంద్, అంబల యాదగిరి, బెల్లకొండ సోమనాథ్, కొత్తకొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్, బీజేపీ ఆదివాసీ నేతలు

ఉట్నూర్, సెప్టెంబర్ 29, (విజన్ ఆంధ్ర) : ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు సీనియర్ ఆదివాసీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాలకు చెందిన నాయకులు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు, కొత్తగూడ మాజీ సర్పంచ్ ఆత్రం రాహుల్‌తో పాటు సిడం కౌసల్య, మాజీ ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, పలువురు సీనియర్ ఆదివాసీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రజలే బీఆర్ఎస్ పార్టీకి బలమని అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేసి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ఖానాపూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి



చేస్తున్న భూక్యా జాన్సన్ నాయక్‌తో సమన్వయంతో నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని అన్నారు.

పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజల సమస్యలు, ఆదివాసీల హక్కుల కోసం బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తామని తెలిపారు.

# సర్వే నంబర్ 60/1లో బోర్డు తొలగింపు.. అధికారులకు ఫిర్యాదు

బెల్లంపల్లి సెప్టెంబర్ 29 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలో ప్రభుత్వ భూమికి సంబంధించిన హెచ్చరిక బోర్డు తొలగింపుపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు . గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 60/1లో ప్రభుత్వ భూమిని రక్షించేందుకు అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును అర్ధరాత్రి తొలగించినట్లు స్థానికుడు గొగ్గల రాజేశం ఆరోపించారు. అధికార కాంగ్రెస్‌కు చెందిన నాథరి స్వామి బోర్డును తొలగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనపై విచారణ జరిపి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని ఆయన కోరారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- పట్టణ పచ్చదనంలో భాగస్వాములు కావాలి
- 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 29 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 11వ వార్డులో ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని పట్టణ కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని 11వ వార్డులో గులాబీ, చామంతి, బొడ్డు మల్లె, జామ, నిమ్మ, మందార తదితర మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలలో పర్యావరణంపై అవగాహన, బాధ్యతను పెంపొందించడంలో భాగంగా వార్డులో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనంను పెంచి ప్రకృతిని కాపాడాలన్నారు.మొక్కలు నాటడం వల్ల వాతావరణ మార్పులను ఎదుర్కోవడం తోపాటు జీవన వైవిధ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. వార్డు ప్రజలు పెద్ద ఎత్తున మొక్కలు నాటి పట్టణ పచ్చదనంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు



నాటి సంరక్షించాలని సూచించారు.

# నేడు పార్డి (బి) లో గ్రామసభ

బోథ్ సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర) సోనాల మండలం పార్డి. బి గ్రామపంచాయతీలో నేడు (బుధవారం ) ఉదయం 11 గంటలకు గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రత్నాకర్ రావు పేర్కొన్నారు. ఈ గ్రామ సభలో వీబీ జి రామ్ జి పథకానికి సంబంధించిన సోషల్ మ్యాప్ తో పాటు పలు అంశాలు చర్చించబడతాయనితెలిపారు. సోనాల మండలంలోని సమస్త మండల సర్పంచ్ లు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, విబి జి రాంజీ ఉద్యోగులు హాజరు కావాలని సూచించారు.

# సింగరేణి కార్మికుల బకాయిల కోసం బీజేపీ పోరుబాట



బెల్లంపల్లి సెప్టెంబర్ 29 విజన్ ఆంధ్ర: సింగరేణి కార్మికుల బకాయిల సమస్యల పరిష్కారం కోసం. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ రావు ఆధ్వర్యంలో ఈనెల 30 ఉదయం 10 గంటలకు సీసీసీ ఎక్స్‌రోడ్డులోని హెచ్‌పీ పెట్రోల్ పంప్ వద్ద చేపట్టనున్న ధర్నాకి కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని మంగళవారం బెల్లంపల్లి శాంతిఖని గని వద్ద కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు ఇవ్వాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమరాజుల శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షుడు పట్టి వెంకటకృష్ణ కలిసి పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుల సమస్యలపై బీజేపీ చేస్తున్న పోరాటానికి కార్మికులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్‌కుమార్, బెల్లంపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల్లి రాజ్‌కుమార్, మహిళా మోర్చా నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి నల్లుల సంగీత, పట్టణ ఉపాధ్యక్షుడు బాసబోయిన యుగంధర్, బీఎంఎస్ నాయకుడు శ్రీనివాసరాజు, నర్సయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మినీ స్టేడియం, ఆడిటోరియం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర ) మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న మినీ స్టేడియం, ఆడిటోరియం పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.

మినీ స్టేడియంలోని ఇండోర్ సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్ రెండు బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు టేబుల్ టెన్నిస్, వాలీబాల్, టెన్నిస్ తదితర క్రీడలకు అవసరమైన సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన డ్రెస్సింగ్ రూమ్‌లు, స్టోర్ రూమ్‌లను కూడా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.

ఆడిటోరియం పనులను పరిశీలించిన కలెక్టర్ స్టేజి, లైటింగ్, వాల్ ప్యానెలింగ్, ఫ్యాన్లు, సౌండ్ సిస్టమ్‌కు సంబంధించిన వైరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తాత్కాలిక సౌండ్ సిస్టమ్‌కు బదులుగా నాణ్యమైన శాశ్వత సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. దీపావళి నాటికి మినీ స్టేడియం, ఆడిటోరియంను అన్ని హంగులతో సిద్ధం చేసి అప్పగించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం స్థానిక భూ సమస్యలపై వచ్చిన వినతులను కలెక్టర్



పరిశీలించారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2 న రోజున నిరసన

**. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆద్వర్యంలో జర్నలిస్ట్ ల నిరసన.**

**-నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి**

**-మీడియా సిబ్బందికి రక్షణ కల్పించాలి...అందుకు ప్రత్యేక చట్టం తేవాలి**

**-రద్దు చేయబడిన చట్టాల స్థానంలో చట్టబద్ధంగా హక్కులు పునరుద్ధరించాలి..**



మహబూబాబాద్ జిల్లా (బ్యూరో)సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర) : ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) పిలుపులో భాగంగా అక్టోబర్ 2నదేశవ్యాపితంగా,జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిమాండ్స్ డే లో భాగంగా తెలంగాణలోని అన్ని జిల్లాల్లో జయప్రదం,చేయాలనీ,టీయూడబ్ల్యూజే,రాష్ట్ర అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు కె విరాహత్ అలీ, కె.రాంనారాయణలు,పిలుపునిచ్చారు..దేశవ్యాప్త పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద అక్టోబర్ 2వ తేదీన నిరసన,తెలపాలని ,టీయుడబ్ల్యూజే(ఐజేయు),మహబూబాబాద్ జిల్లా శాఖ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం లో జిల్లాలోని అన్ని మండలాల సభ్యులు బాధ్యులు పాల్గొనాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఐజ యు అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అనంతరం జిల్లాకలెక్టర్ కు, ఎంపీ, ఎమ్మెల్యే లకు వినతి పత్రాలు అందజేయడం జరుగుతుంది. కర్ణాటకలోని బెంగళూరులో ఇటీవల జరిగిన ఐజేయూ జాతీయ కార్యవర్గం (ఎన్ఈసీ) సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకోవడం జరిగింది.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అక్టోబర్ 2వ తేది ఉదయం 10.00 గంటలకు జరిగే ఈ.. కార్యక్రమాలకు జిల్లాలోని జాతీయ,రాష్ట్రకమిటీ ,బాధ్యులతోపాటు.., యూనియన్ జిల్లా, మండల బాధ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని జర్నలిస్టుల సమస్యల కోసం నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిహెచ్ శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పల్లి శ్రీహరి, కోశాధికారి బిజ్జాలా వెంకటరమణ, జాతీయ కౌన్సిల్, మెంబర్.దూలం .శ్రీనివాస్ తెలిపారు.

# భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన..

## కలెక్టర్, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అన్ని మండలాల జర్నలిస్టులు తరలిరావాలి: టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్

భూపాలపల్లి, సెప్టెంబరు 29 (విజన్ ఆంధ్ర ) జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం ఐజేయూ పిలుపు మేరకు అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా 'డిమాండ్ల దినోత్సవం' నిర్వహించనున్నట్లు టీయూడబ్ల్యూజే తెలిపింది. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన నిర్వహించి, అనంతరం కలెక్టర్, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, స్టేట్ హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్ తెలిపారు.

ఇటీవల బెంగళూరులో జరిగిన ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, చట్టపరమైన, సామాజిక సమస్యల పరిష్కారానికి 'డిమాండ్ల దినోత్సవం' నిర్వహించాలని నిర్ణయించినట్లు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద నిరసనలు నిర్వహించి, కలెక్టర్లు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

ప్రధాన డిమాండ్లు

నూతన మీడియా కమిషన్: మారుతున్న మీడియా రంగాన్ని సమగ్రంగా సమీక్షించేందుకు కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి. యాజమాన్య కేంద్రీకరణ, డిజిటల్, సోషల్ మీడియా, డిజిటల్ మానిటైజేషన్, జర్నలిజం నైతిక ప్రమాణాలను దాని పరిధిలోకి తేవాలి.

జర్నలిస్టులకు ప్రత్యేక భద్రతా చట్టం: విధి నిర్వహణలో భౌతిక, చట్టపరమైన, డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు జాతీయస్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకురావాలి.

చట్టబద్ధ హక్కుల పునరుద్ధరణ: జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, పని పరిస్థితులు, వేతనాలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక రక్షణలు కల్పించాలి.కొత్త వేజ్ బోర్డు: జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బంది వేతనాలను పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా సవరించేందుకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి.తెలంగాణలో ఇళ్ల స్థలాలు, ఇళ్లు: ఎన్నికల హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి.



హెల్త్ కార్డులు: ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి, నగదు రహిత వైద్యసేవలు అందించాలి.అక్టోబరు 2న జరిగే కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్‌లు, పాత్రికేయ సంఘాలు, పౌరసమాజ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని క్యాతం సతీష్‌కుమార్ కోరారు. కార్యక్రమం అనంతరం వివరాలను రాష్ట్ర కమిటీకి నివేదించనున్నట్లు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహం చుట్టు ఎలాంటి జెండాలు కట్టకుండా చొరవ తీసుకోవాలి

## అసిస్టెంట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు ఎస్ ఆర్ వినతి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29,(విజన్ ఆంధ్ర ) పట్టణంలోని ఐబి చౌరస్తా లో బాబా సాహెబ్ అంబేద్కర్ సర్కిల్ లో ఎలాంటి జెండాలు కట్టకుండా చొరవ తీసుకోవాలని దళిత సంఘం నాయకులు సిరికొండ బోస్ మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రాజు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దళిత బాంధవుడు ఐన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూరా రాజకీయ పార్టీల జెండాలు మరియు వివిధ సంఘాల జెండాలు కడుతున్నారని, అల కట్టడం వలన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కనబడుటలేదని అందుకని చుట్టూరా ఎవరు కూడా జెండాలు కట్టకుండా అధికారులు నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా స్థాయి కబడ్డీలో గోల్డ్ మెడల్ సాధించిన హుస్నాబాద్ విద్యార్థులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 29 : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన 70వ పాఠశాలల జిల్లా స్థాయి కబడ్డీ పోటీల 17 సం. బాలుర విభాగంలో హుస్నాబాద్ మండల జట్టు ప్రథమ స్థానం (గోల్డ్ మెడల్) సాధించి జోనల్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ ఆర్. శ్రీనివాస్ తెలిపారు.హుస్నాబాద్ మండల జట్టులో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) కు చెందిన విద్యార్థులు కీలక పాత్ర పోషించారు.బాలికల విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన జట్టులో ఎం.డి. ఆయేషా (8వ తరగతి), అలాగే బాలుర విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన జట్టులో ఎస్. రాంచరణ్, ఇచ్చిన సిఎచ్ సంజయ్ మాధవన్ (10వ తరగతి), షేక్ బాబా (9వ తరగతి) లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వాసుదేవ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడల్లో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కబడ్డీ కోచ్ కృష్ణ, ఉపాధ్యాయులు వీరారెడ్డి, వెంకట రమణారెడ్డి, రాజేందర్, పంజా రాజమల్లు, మార్కండేయ, శ్రీధర్, సుభాష్, రజిత, రమేష్, వెంకటమల్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.




# "క్యాతన్ పల్లి కౌన్సిల్ సమావేశం రసాభాస"

- సమావేశాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు
- టేబుల్ ఎజెండా లేకుండానే సమావేశం
- కమిషనరును బదిలీ చేయాలంటూ తీర్మానం



మందమర్రి, సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర) : అభివృద్ధి అంశాలపై కౌన్సిల్ సమావేశంలో చర్చించాల్సిన కౌన్సిల్ సభ్యులు కమిషనర్ మురళి కృష్ణ బదిలీపై 14 మంది సభ్యుల సంతకాలతో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో చర్చనీయాంశంగా మారింది. మంగళవారం స్థానిక క్యాతన్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎలాంటి టేబుల్ ఎజెండా లేకుండానే సమావేశం నిర్వహించడంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు బహిష్కరించారు. అంతే కాకుండా సమావేశ మందిరం నుంచి బయటకు వెళ్లిపోయారు. అలాగే సమావేశం మందిరంలో ఉన్న బీఆర్ఎస్,సీపీఐ కౌన్సిలర్లు కమిషనర్ మురళి కృష్ణ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తమ వార్డుల్లో జరగాల్సిన అభివృద్ధి పనులు,పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించడం లేదంటూ నిలదీశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణను బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ 14 మంది కౌన్సిల్ సభ్యుల సంతకాలతో కూడిన తీర్మానాన్ని చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి ప్రవేశపెట్టారు. ఇదిలా ఉండగా తనపై కావాలనే తప్పుడు అవినీతి ఆరోపణలను చేస్తున్నారని క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ కొట్టి పారేశారు. అధికారి పేరు చెప్పి డబ్బులు వసూలు చేసే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కమిషనర్ సూచించారు.

# కాళేశ్వరం నూతన బస్టాండ్ కొలిక్కి వచ్చేనా..?

## ఐటి మంత్రి అదేశించిన..! సంబంధిత అధికారుల నిర్లక్ష్యం ఏంటి..?



మహాదేవపూర్ సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర) :జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండల్ కాళేశ్వరం అభివృద్ధిలో ఒక భాగంగా ముందుకు కోనసాగుతుంది దానిలోభాగంగా నూతన బస్టాండ్ నిర్మాణం కోసం ప్రభుత్వం 3.96 కోట్ల నిధులను సాంక్షన్ చేసింది, కానీ ఈ నూతన బస్టాండ్ నిర్మాణం లో అడ్డంకులతోనే కొనసాగుతుందని తెలుస్తుంది ఇటీవల కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులపై పర్యవేక్షణకు వచ్చిన ఐటీ మంత్రి దృష్టిలో ఈ నూతన బస్టాండ్ నిర్మాణం రాగా 141 సర్వేనెంబర్ లో గల చాక్కుంటలో నూతన బస్టాండ్ నిర్మించడం కుదరదని 129 సర్వేనెంబర్ లో గల ఫారెస్ట్ ప్రభుత్వ భూమిలో నూతన బస్టాండ్ నిర్మాణం కొనసాగుతుందని ఐటీ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు పేర్కొన్నారు అనంతరం ఫారెస్ట్ అధికారులతో మరియు జిల్లా సంబంధిత అధికారులతో ముఖముకుగా మాట్లాడి 129 సర్వే నెంబర్ లోని ఫారెస్ట్ భూమిలో నూతన బస్టాండుకు ప్రపోజల్ తీసుక వచ్చారు కానీ ఇంతవరకు నూతన బస్టాండ్ పనులు ప్రారంభం కాకపోవడం. అధికారుల జాప్యం చేయడంలో ఆంతర్యం ఏమిటో..?

తహసీల్దార్ అధికారి

తహసీల్దార్ కి కాల్ చేసి అడగగా నూతన బస్టాండ్ నిర్మాణం కొలిక్కి వచ్చిందా అనగా ఇటీవల ఐటి మంత్రి వర్యులు నూతన బస్టాండ్ నిర్మాణాన్ని 129 సర్వే నెంబర్ లోని ఫారెస్ట్ ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేయాలని ప్రపోజల్ చేశారు, దానికి సంబంధించిన ఫైల్ జిల్లా కలెక్టర్ అధికారి కార్యాలయంలో ఉంది దానికి ఫారెస్ట్ క్రియేలెన్స్ రాలేదని అది రావడంతోనే పనులు కొనసాగుతాయని తహసీల్దార్ తెలియజేశారు

ఫారెస్ట్ అధికారి

నూతన బస్టాండ్ నిర్మాణం 129 సర్వేనెంబర్ లోనే ఫారెస్ట్ ప్రభుత్వ భూమిలో నిర్మించాలని ఐటీ మంత్రి ప్రపోజల్ చేశారు, దానికి ఫారెస్ట్ నుండి గ్రీన్ సిగ్నల్ కూడా తొందర్లోనే వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు,

# శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి సెప్టెంబర్ 29 విజన్ ఆంధ్ర ఇటీవల హత్యకు గురైన వేమనపల్లి మండల నేతకాని సంఘం అధ్యక్షుడు కుడుకల శ్రీనివాస్ కుటుంబాన్ని మంగళవారం బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయా వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుతో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, నేతకాని సంఘం నాయకులు రాజేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు

**- రాంపూర్ మాధురా తండా మూసి ఉన్నా బడి తలుపు**

**- ఉపాధ్యాయుడు రాక కోసం విద్యార్థులు ఎదురు చూపులు**



గాదిగూడ, సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర ): మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమ యపాలన పాటించడంలేదు. మంగళవారం రాంపూర్ గ్రామంలోని మాధురా తండా పాఠశాలలో సమయం దాటిన బడి తలుపు మూసి ఉండడంతో విద్యార్థులు ఉపాధ్యాయుని కోసం చూస్తూ ఉండిపోయారు. మారుమూల ప్రాంతమైన ఆదివాసీ పిల్లలకు నాణ్యమైన విద్య అందుతలేదని గ్రామానికి చెందిన హేరేకుంరా మారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మండల విద్యాశాఖ అధికారి పర్యవేక్షణ లోపం వలనే సమయపాలన పాటించని ఉపాధ్యాయులు ఆదివాసీ పిల్లలు విద్యకు దూరంమౌతున్నారు. ఆదివాసీ పిల్లల జీవితాలకు ఆడకుండా ప్రతి ఆదివాసీ గూడలోని పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించి మెరుగైన విద్య అందించాలని కోరారు.

# సీఎం పర్యటన విజయవంతానికి కాంగ్రెస్ శ్రేణుల సన్నాహాలు

**- తంగళ్లపల్లి మండల నాయకులతో కూన శ్రీశైలం గౌడ్ సమీక్ష**

**- జన సమీకరణ, సభా ఏర్పాట్లపై దిశానిర్దేశం**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సన్నాహాలను ముమ్మరం చేశాయి. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ మంగళవారం తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై నాయకులతో ఆయన చర్చించారు. ముఖ్యంగా జన సమీకరణ, సభా నిర్వహణ, నాయకులు--కార్యకర్తల సమన్వయం, ఇతర కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలు, ప్రాంతాల నుంచి ప్రజలను సభకు తరలించేందుకు




చేపట్టాల్సిన చర్యలపై కూడా నాయకులతో చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగే రాజు, సర్ కోఆర్డినేటర్ ప్రవీణ్ టోనీతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# పందిల్ల గ్రామంలో వేగంగా పబ్లిక్ టాయిలెట్ నిర్మాణ పనులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 29 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మంజూరైన పబ్లిక్ టాయిలెట్ నిర్మాణ పనులు గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా స్టేజి వద్ద నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండే విధంగా పందిల్ల స్టేజి వద్ద పబ్లిక్ టాయిలెట్ నిర్మిస్తున్నామని అందులో భాగంగా మంగళవారం రోజున నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబ్ వేయడం జరిగిందన్నారు. తొందరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని దీంతో చుట్టూ నాలుగు గ్రామాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు పబ్లిక్ టాయిలెట్ అందుబాటులోకి వస్తుందని సర్పంచ్ రమేష్ తెలిపారు.

# అభివృద్ధి పనులకు వేగం.. అధికారులకు కమిషనర్ ఆదేశం

**- గాజులరామారం సర్కిల్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించిన కమిషనర్ డా. జి. సృజన**

**- నమూనా స్మశానవాటిక, సర్కిల్ కార్యాలయ స్థలాల పరిశీలన**

**- క్రీడా సముదాయంలో అదనపు వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి**

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 29 (విజన్ ఆంధ్ర): పౌరులకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ప్రతిపాదిత అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా. జి. సృజన ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్‌తో కలిసి మంగళవారం గాజులరామారం సర్కిల్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆమె.. పలు కీలక పౌర మౌలిక వసతుల పనులను పరిశీలించారు. ప్రతిపాదిత పనుల పురోగతి, చేపట్టాల్సిన తదుపరి చర్యలపై అధికారులతో సమీక్షించారు.

నమూనా స్మశానవాటికపై పరిశీలన

కళావతినగర్, షాపూర్‌నగర్ వార్డు పరిధిలో ప్రతిపాదించిన నమూనా



స్మశానవాటిక స్థలాన్ని కమిషనర్ పరిశీలించారు. ప్రతిపాదిత గ్యాలరీ, మరుగుదొడ్ల సముదాయం, పరిపాలనా భవనం, నడక మార్గాలు, అంతిమ సంస్కారాల నిర్వహణ ప్రాంగణం తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా, అన్ని అవసరాలకు అనుగుణంగా ఉండేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.

సర్కిల్ కార్యాలయ నిర్మాణంపై దృష్టి

గాజులరామారం సర్కిల్ కార్యాలయం కోసం ప్రతిపాదించిన నూతన భవన స్థలాన్ని, నిర్మాణ ప్రణాళికను డా. సృజన పరిశీలించారు. కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి, తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన అనుమతులు, సాంకేతిక ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి పనులు ముందుకు సాగేలా చూడాలని సూచించారు.

క్రీడా సముదాయాన్ని అందుబాటులోకి తేవాలి

గాజులరామారం క్రీడా సముదాయాన్ని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ సూచించారు. యువత, క్రీడాకారులకు మరింత ఉపయోగకరంగా ఉండేలా ఈత కొలను, స్కేటింగ్ తదితర అదనపు సౌకర్యాలను కల్పించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న వసతులను సమర్థంగా వినియోగించుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ

ప్రతిపాదిత అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం ముందుకు తీసుకెళ్లడంతో పాటు క్షేత్రస్థాయిలో సకాలంలో తదుపరి చర్యలు చేపట్టాలని డా. సృజన స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి పనులు ఆలస్యం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ యు. వెంకట్రాములు, ఈఈ గోవర్ధన్ గౌడ్, డిప్యూటీ ఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) నిఖిల్ రెడ్డి, ఏసీపీ సుమిత్ర, డిప్యూటీ ఈఈ (ఇంజినీరింగ్) మహదేవ్ అనురాగ్, యూబీడీ మేనేజర్ విజయరాణి, సంబంధిత అధికారులు, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి తిలక్ వాకర్స్ ఆర్థిక సాయం

బెల్లంపల్లి, సెప్టెంబరు 29 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణానికి చెందిన తమ్మడి ప్రేమలత (వికలాంగురాలు) మంగళవారం మృతి చెందారు. ఆమె ఏడు నెలల గర్భిణి కావడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. మృతురాలి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రంగ రామన్న మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహకారం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కంటే వాడ నగేష్, సభ్యులు రత్నం రాజన్న, లింగాల రాజేశం, గెల్లీ జయరాం, భోగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టుపై దౌర్జన్యం..! జర్నలిస్టుపై చేయి లేవట్టిన కాంట్రాక్టర్ ..!

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర ) మహాదేవపురం మండలం కాలేశ్వర గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన ఆలయం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర పుణ్యక్షేత్రం ఆలయం ని పునర్నిర్మాణంలో భాగంగా ఐటీ మంత్రివర్యులు సుమారు 197 కోట్ల వ్యయంతో కృష్ణశిల తో పునర్నిర్మానానికి శంకుస్థాపన చేశారు మంగళవారం రోజున విజన్ ఆంధ్ర జర్నలిస్ట్ చంద్రశేఖర్ అభివృద్ధి పనులు నిమిత్తం ఫోటోల కవరేజీ కోసం వెళితే కాంట్రాక్టర్ దురుసుగా ప్రవర్తించి మొబైల్ ను గుంజుకుని అసభ్యకరమైన మాటలు మాట్లాడుతూ చేతులు లేవట్టుతో జర్నలిస్టులు లోపటికి రాకూడదని దౌర్జన్యం చేయడం ఒక్కసారి కాదు ఈ సంఘటనలు నాలుగు ఐదు సార్లు జర్నలిస్టులకు కూడా జరిగేయి ఈ కాళేశ్వర ఆలయ అభివృద్ధి పనులు ప్రజలకు తెలియజేసే ఒక జర్నలిస్టుపై ఇంత దౌర్జన్యం చేయడం చాలా బాధాకరం కానీ ఇటీవల ఆలయ అభివృద్ధి పనులపై పరివేక్షణకు వచ్చిన ఐటీ మంత్రి ఎవరిని రావద్దు ఫోటోలు వీడియోస్ తీయవద్దు అని ఆదేశాలు ఇచ్చారని కాంట్రాక్టర్ దురుసుగా ప్రవర్తించిన్నట్లు



ఆరోపణలు కూడా వెల్లివిచ్చుతున్నాయి ఈ జర్నలిస్టులను కూడా రావద్దని చెప్పడంలో ఆంతర్యం ఏమిటో..? ఐటి మినిస్టర్ చెప్పాలి.? ఈ కాంట్రాక్టర్ కి ఇంత అధికారం ఎవరు.? ఏ అధికారి ఇచ్చారు..? అని ప్రశ్నించే గొంతు పై వేటు వేయడమేనా ఈ ప్రభుత్వం ఉంది, జర్నలిస్టుపై దౌర్జన్యం చేసిన ఈ కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జర్నలిస్ట్ కోరుతున్నారు.

## చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్న మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

### నేడే మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పుట్టినరోజు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 29 ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఈ నెల 30న బుధవారం రోజున తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రోజున నివాస గృహంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి వారిని కలిసి వొడితల సతీష్ కుమార్ దంపతులు స్వాముల వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ మరియు వారి సతిమణి  సరిత పరమపూజ్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారిని కలిశారు. స్వామివారికి వినమ్రపూర్వక నమస్కారాలు తెలియజేసి, వారి దివ్య ఆశీస్సులను అందుకున్నారు. అనంతరం పుట్టినరోజు సందర్భంగా వారు హిమాలయాల్లోని పుణ్యక్షేత్రాలైన బద్రీనాథ్, కేదార్‌నాథ్ స్వామివార్ల దర్శనార్థం వెళ్లారు.

# రైలు చక్రాల కింద పడి 600 గొర్రెలు మృతి !

- భయంతో ట్రాక్‌పైకి దూసుకొచ్చిన మంద.. రూ.20 లక్షల నష్టం
- బాధిత రైతును పరామర్శించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా, సెప్టెంబర్ 29(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : అర్ధరాత్రి వేళ కుక్కలు, అడవి పందుల బెదిరింపుతో భయపడిన గొర్రెల మంద రైల్వే ట్రాక్‌పైకి దూసుకురావడంతో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. అదే సమయంలో అటుగా వచ్చిన రైలు గొర్రెల మందను ఢీకొనడంతో సుమారు 600 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్--ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య కొండమడుగు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రి సమయంలో గొర్రెల మందను రైల్వే ట్రాక్‌కు సమీపంలో ఉంచినట్లు సమాచారం. కుక్కలు, అడవి పందులు రావడంతో గొర్రెలు ఒక్కసారిగా బెదిరిపోయి పరుగులు తీసినట్లు స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో మంద ట్రాక్‌పైకి చేరింది. అదే సమయంలో రైలు రావడంతో ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రైలు ఢీకొనడంతో పెద్ద సంఖ్యలో గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి.

రూ.20 లక్షల నష్టం

ఈ ప్రమాదంతో గొర్రెల యజమాని కిష్టయ్యకు సుమారు రూ.20 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. గొర్రెల పెంపకాన్నే ప్రధాన జీవనాధారంగా చేసుకున్న కిష్టయ్య కుటుంబానికి ఈ ఘటన తీవ్ర ఆర్థిక దెబ్బగా మారింది. కళ్లముందే వందలాది గొర్రెలు మృతి చెందడంతో బాధిత రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. సంఘటనా స్థలంలో మృతి చెందిన గొర్రెల కళేబరాలతో విషాదకర పరిస్థితి నెలకొంది.



బాధిత రైతును పరామర్శించిన ఎమ్మెల్యే

ఘటన విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును స్థానికులు, బాధిత రైతును అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన గొర్రెలను పరిశీలించి, నష్టం వివరాలను కిష్టయ్యను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం బాధిత రైతును పరామర్శించిన ఎమ్మెల్యే ఆయనకు ధైర్యం చెప్పారు. జీవనోపాధిని కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన బీర్ల ఐలయ్య

ప్రమాద వివరాలను యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భాస్కర్‌రావుతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. ఘటన తీవ్రతను వివరించి, అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. సంఘటనా స్థలంలో పంచనామా నిర్వహించి, మృతి చెందిన గొర్రెల సంఖ్య, వాటి విలువ తదితర వివరాలను నమోదు చేయాలని సూచించారు. నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసి, బాధిత రైతు కిష్టయ్యకు ప్రభుత్వ పరంగా తగిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అధికారుల నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ

జీవనోపాధిగా పెంచుకున్న వందలాది గొర్రెలను ఒకేసారి కోల్పోయిన కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. నష్టాన్ని అధికారులు పరిశీలించి నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకుంటామని, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చూస్తామని తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29,(విజన్ ఆంధ్ర ) ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ, ఇతర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకలతో ఆసుపత్రి ఏర్పాటు చేసిందని, నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధం చేయడం జరుగుతుందని, ప్రజలకు మరింత చేరువలో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలను సందర్శించి అదనపు గదుల నిర్మాణ పనులు, వంటశాల, తరగతి గదులు పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులలో ప్రభుత్వ విద్యా సంస్థలపై నమ్మకం కల్పించి ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదుల పనులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దార్ మల్లికార్జున్ తో కలిసి గోదావరి పుష్కరాలు 2027 లో భాగంగా గోదావరి పుష్కర ఘాట్ ఏర్పాటు, రహదారుల మరమ్మత్తు, వాహనాల నిలుపుదల, సౌకర్యాల కల్పనపై అధికారులతో సమీక్షించారు. ఈ క్రమంలో రైతులతో మాట్లాడుతూ గోదావరి పుష్కర పనుల నిర్వహణలో రైతులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బోథ్ ఆదర్శ పాఠశాలలో అధికారుల తనిఖీ

బోథ్ సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర) బోథ్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలను మంగళవారం నోడల్ అధికారి శ్రీనివాస ప్రసాద్ ఆధ్వర్యంలో ప్యానెల్ బృందం తనిఖీ చేసింది. పాఠశాలలోని రికార్డులను రిజిస్టర్లను మధ్యాహ్న భోజన పథకాన్ని, గ్రంథాలయాన్ని, బోధనా పద్ధతులు పర్యవేక్షణ, తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో పిల్లలతో మమేకమై వారికి సలహాలు సూచనలు అందిస్తూ వారితో కలిసి ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనురాధ, వైస్ ప్రవీణ్ కుమార్, పాఠశాల చైర్మన్ శోభ, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

# ప్రమాద బాధితులకు న్యాయం చేయాలి !

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు శంకర్ నాయక్ వినతి

### మృతుడి కుటుంబానికి న్యాయం.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి

### ఎఫ్ఐఆర్ వివరాలపై పోలీసులతో ఆరా.. బాధితులకు అండగా ఉంటామని భరోసా



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర): గుండ్లపోచంపల్లి పరిధిలోని సేవాలాల్ తండాకు చెందిన మూడవత్ వెంకటేష్ నాయక్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటనపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ మేడ్చల్-- మల్కాజిగిరి అర్బన్ ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శంకర్ నాయక్ కోరారు. ఈ మేరకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రమాద వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రమాదంలో వెంకటేష్ నాయక్ మృతి చెందగా, మహేష్ నాయక్‌కు తలకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మరో ఇద్దరికి కాళ్లు, చేతులకు గాయాలైనట్లు వివరించారు. ఈ ఘటనపై సమగ్రంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని శంకర్ నాయక్ కోరారు. ప్రమాద ఘటనకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం వర్తించే అంశాలను పరిశీలించి, సంబంధిత వ్యక్తులను విచారణకు పిలిపించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిని ఆయన విజ్ఞప్తి చేశారు. బాధితులకు న్యాయం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హుస్సేన్ నాయక్ హామీ ఇచ్చినట్లు శంకర్ నాయక్ తెలిపారు.

క్షతగాత్రుడి పరిస్థితిపై ఆరా

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహేష్ నాయక్ ఎక్సెల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న శంకర్ నాయక్ రాత్రి ఆసుపత్రికి వెళ్లారు. మహేష్ నాయక్ తల్లిదండ్రులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతోనూ మాట్లాడి చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.

పోలీసులతో కేసు వివరాలపై చర్చ

పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ విజయవర్ధన్‌తో శంకర్ నాయక్ మాట్లాడి ప్రమాద ఘటనకు సంబంధించిన ఎఫ్ఐఆర్, కేసు దర్యాప్తు తదితర అంశాలపై ఆరా తీశారు. మృతుడు వెంకటేష్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని, అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం కోసం కృషి చేస్తానని తెలిపారు. బంజారా సమాజానికి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ తండాకు చెందిన పూల్‌సింగ్ నాయక్, శ్రీనివాస్ నాయక్, సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లు.. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి!

### - సెప్టెంబర్ లక్ష్యాల సాధనకు అధికారులతో సమీక్ష
### - 'ఒక రోజు--ఒక వార్డు' ఫిర్యాదుల పరిష్కారంపై ఆరా
### - పెండింగ్ సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశాలు



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (విజన్ ఆంధ్ర): ఆస్తి పన్ను వసూళ్ల పెంపుతో పాటు ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడంపై జీడిమెట్ల సర్కిల్ అధికారులు దృష్టి సారించారు. జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం రెండు అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఆస్తి పన్ను వసూళ్ల పురోగతి, సెప్టెంబర్ నెలకు నిర్దేశించిన లక్ష్యాల సాధనపై అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, పన్నుల తనిఖీ అధికారులు, బిల్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు సాధించిన వసూళ్లను సమీక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. అదేవిధంగా 'ఒక రోజు--ఒక వార్డు' కార్యక్రమంలో నమోదైన ప్రజా ఫిర్యాదుల పరిష్కార స్థితిగతులపై అన్ని విభాగాల అధిపతులతో ప్రత్యేకంగా సమీక్షించారు. ఆయా విభాగాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.